# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 355 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.29.04.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోంది మోదీ



**ఢిల్లీ/నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోంది. ఈ ఘటనపై దేశమంతా ఎంతో బాధపడుతోంది. ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది భారతీయులే మన బలం. అంతా కలిసికట్టుగా పోరాడుదాం. ప్రపంచం మొత్తం మనవైపే ఉంది. దాడి వెనుక ఉన్నవారికి కఠిన శిక్ష తప్పదు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నానుఉగ్ర ఘటనపై 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ

## గన్ను కన్నా కలం మిన్న

**భారత్ సమ్మిట్ ప్రతినిధులతో ఇందిరా మహిళా శక్తి బజార్ ను సందర్శించిన మంత్రి సీతక్క.**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

సిద్ధాంతం, సైదాంతికత ముఖ్యం కాదు వర్తమానంలో ప్రజల శ్రేయస్సే ముఖ్యం అని భావించి పేదల సంక్షేమం కోసం మరో జన్మతో తన జీవితాన్ని పేదలకు అంకితం చేసిన మహా యోధురాలు మంత్రి సీతక్క . గన్ను కన్నా, కలం మిన్న అని నిరూపించారు. నేడు మంత్రిగా ఉన్న సీతక్క. భారత సమ్మిట్ ప్రతినిధులతో ఇందిరా మహిళా శక్తి బజార్ ను సందర్శించారు. మహిళా శక్తి పాలసీ, స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న వ్యాపారాలు, మహిళా శక్తి క్యాంటీన్ విజయ గాథల లఘు చిత్ర ప్రదర్శనను వీక్షించారు. కుమ్మరి చక్రం పై కుండ తయారీ చేసి అభివృద్ధి సంకేతాన్ని చాటారు. బాలికలకు చదువులో ముందుకు సాగాలని సూచించారు

## తెలంగాణకు కొత్త సీఎస్ కె. రామకృష్ణ రావు



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. రామకృష్ణ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కె. రామకృష్ణ రావు ఈ సందర్భంగా నూతన సీఎస్ రామకృష్ణరావుకి అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మిస్ ఇండియా పోటీలకు ముస్తాబవుతున్న హైదరాబాద్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

హైదరాబాద్ నగరం 72వ మిస్ వరల్డ్–2025 పోటీల కు ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధమైంది. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఈ ప్రతిష్ఠాత్మకమైన అందాల పోటీలు జరగనున్నాయి. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు తరలిరానున్నారు. పోటీలో పాల్గొనే కంటెస్టెంట్స్ మే 6, 7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మిస్ వరల్డ్ పోటీల ప్రాముఖ్యతను చాటేందుకు ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవాతో పాటు మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పోటీలు ప్రారంభం కావడా నికి కేవలం 8 రోజులే సమయం ఉండటంతో, ఏర్పాట్లు వేగంగా జరుగు తున్నాయి. నగరంలో అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌ను విజయవం తంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచంలోని అందమైన మహిళలందరూ ఒకే వేదికపై సందడి చేయనున్న ఈ పోటీలు హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. ఈ అద్భుతమైన వేడుక కోసం నగర ప్రజలు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్నారు.

## భూధాన్ భూముల వ్యవహారంలో రంగంలోకి దిగిన ఈడీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**



పాతబస్తీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో పలువురు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు షాక్ తగిలింది. భూదాన్ భూముల వ్యవహారంలో సీనియర్ అధికారులపై సంచలన ఆరోపణలు వచ్చాయి. మహేశ్వరం మండలం నాగారంలో సర్వే నంలో భూదాన్ భూముల ను లే అవుట్ చేసి అమ్మిన వాళ్లపై ఈరోజు ఉదయం ఈడీ సోదాలు నిర్వహించింది.. మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫానా, సుఖుర్ ఇళ్లపై ఈడీ సోదాలు చేపట్టింది. భూదాన్ భూముల వ్యవహారంపై ఇటీవల హైకోర్టు సీరియస్ అయిన విషయం తెలిసిందే.. ఆల్ ఇండియా సర్వీసెస్ తాజా మాజీ అధికారుల పాత్రపై హైకోర్టు మండిపడింది. ఉన్నతాధికారులకు పాత్రపై విచారణ జరిపించాలని హై కోర్టులో పిటిషన్ దాఖలైందిరెవెన్యూ అధికారుల సాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి కుటుంబ సభ్యుల పేర్ల మీద భూములు బదలాయింపులు చేసినట్లు ఆరోపణలున్నాయి.. ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఈడీ, సీబీఐలకు హై కోర్టు నోటీసులు జారీ చేసింది. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. అధికారులకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ సర్కారును పడగొట్టం, కానీ! పోలీసులూ డైరీలో రాస్కోండి

**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్**



ఏప్రిల్ 28 తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్ముతామంటోందని.. అమ్మితే విచక్షణ ఉండాలి కదా అని ప్రశ్నించారు. ఉపయోగంలో లేని భూములను అమ్మాలి కానీ.. హైదరాబాద్ యూనివర్సిటీ భూములు అమ్ముతారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. పేదల కోసం తాము కేసీఆర్ కిట్ పథకం అమలు చేశామన్నారు. ఈ పథకం ద్వారా ఆడపిల్ల పుడితే రూ. 13 వేలు, మగపిల్లవాడు పుడితే రూ. 12 వేలు ఇచ్చామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పథకాన్ని నిలిపివేసిందని కేసీఆర్ మండిపడ్డారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మాత్రం తమ ప్రభుత్వం నిలిపివేయలేదని.. ప్రజలకు ఉపయోగపడే పథకమని తాము కూడా అమలు చేశామని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకమైనా తాము అమలు చేశామన్నారు. కేసీఆర్ ఆనవాళు లేకుండా చేస్తామంటున్నారని.. అది సాధ్యమేనా? అని ప్రశ్నించారు. ఇప్పుడు బీఆర్ఎస్ రజతోత్స సభను కూడా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని కేసీఆర్ ఆరోపించారు. అనేక అడ్డంకులు సృష్టించినా లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారన్నారు. మరో లక్షన్నర మంది వరకు రాకుండా ఆగిపోయారని తెలిపారు. ఈ ప్రభంజనాన్ని ఎవరు ఆపుతారని అన్నారు.

డైరీలో రాస్కోండి పోలీసులకు కేసీఆర్

పోలీసు మిత్రులకు మనవి చేస్తున్నా.. ప్రజలకు అడిగే హక్కుంటది. బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ప్రజలకోసం ప్రశ్నిస్తుంటే.. కేసులు పెడుతున్నారు. పోలీసులు ఎందుకు ఉరుకులాడుతున్నారు. రాత్రి పోయి మీ డైరీలో రాస్కోండి. వందకు వందశాతం మళ్లీ వచ్చే బీఆర్ఎస్ గవర్నమెంటే. అడ్డుకోవడం ఎవరితరం కాదు. పోలీసులు చదువుకోలేదా? కాంగ్రెస్ ప్రజలను మోసం చేయలేదా? మీరెందుకు కేసులు పెడుతున్నారు. మేం చట్టాలను ఉల్లంఘించమని కేసీఆర్ అన్నారు. అన్యాయంగా కేసులు పెట్టినా లీగల్ సెల్ ఉంది.. న్యాయస్థానాలున్నాయి. కేసీఆర్, బీఆర్ఎస్ ఉంది. బీఆర్ఎస్ శ్రేణులు భయపడాల్సిన పనిలేదు. నేను కూడా ఊరుకోను అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంలో, మంచినీళ్లు ఇవ్వడంలో, కరెంటు సరఫరా చేయడంలో, పంటలకు నీళ్లు ఇవ్వడంలో, విత్తనాలు, ఎరువుల సరఫరాలో, ధాన్యం కొనుగోళ్లలో, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్ అయ్యిందని కేసీఆర్ విమర్శించారు.

కగార్ ఆపరేషన్ ఆపాలంటూ కేంద్రానికి కేసీఆర్

కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ.. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కేసీఆర్ ఆరోపించారు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును మోడీ చాలా సార్లు అవమానించారన్నారు.

మావోయిస్టుల కోసం చేపట్టిన కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. కగార్ ఆపరేషన్ పేరుతో గిరిజన యువకులను చంపుతున్నారని ఆరోపించారు. కగార్ ఆపరేషన్ ఆపి. నక్సలైట్లతో చర్చలు జరపాలన్నారు. దీనిపై కేంద్రానికి తీర్మానం పంపిద్దామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టం

ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఎందులో పాసయిందని కేసీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల పని.. అబద్ధపు వాగ్ధానాలు, కమీషన్లు, సంచులు నింపుడు మోసుడు.. అని కేసీఆర్ ఆరోపించారు. 20 నుంచి 30 శాతం కమీషన్లు అడుగుతున్నారని కాంట్రాక్టర్లే సచివాలయానికి వచ్చి ఆందోళన చేపట్టారని కేసీఆర్ గుర్తు చేశారు. దీనిపై కేటీఆర్ అసెంబ్లీలో అడిగితే ఆర్థిక మంత్రి భుజాలు తడుముకున్నారని అన్నారు. ఇక, తాను అసెంబ్లీకి వచ్చి కాయకూరల ముచ్చట్లు వినాలా అని ప్రశ్నించారు.

ఇళ్లు ఓ తమ్ముడు కేసీఆర్ రావాలని అంటున్నాడు. కత్తి వాని చేతికి ఇచ్చి.. యుద్ధం కేసీఆర్ ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. మరోసారి తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ రజతోత్స శుభాకాంక్షలు చెబుతున్నట్లు తెలిపారు కేసీఆర్. బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొద్దామన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన ఏడాదిన్నరకే ఇంత మంది జనం వచ్చారంటే.. ఓట్లు ఎప్పుడొస్తాయని చూస్తున్నట్లు అర్థమైందన్నారు. ఈ ప్రభుత్వాన్ని మరో మూడున్నరేళ్లు భరించాలా? అని దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డితో ఒకరు అన్నారని కేసీఆర్ చెప్పారు. తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు పడగొడతాం? మా కాళ్లకు, చేతులకు గులగుల ఉందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. హామీలు అమలు చేయకుంట కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే వీపు సాఫ్ చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమన్నారు. సభ నిర్వాహకులు, సభ కోసం భూములు ఇచ్చి సహకరించిన రైతులు, ప్రజలకు కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

## బైక్‌పై నుంచి పడ్డ యువకుడు.. పోలీసులే దాడి చేశారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




మెహిదీపట్నం ఏప్రిల్ 28 : పోలీసుల తనిఖీలను తప్పించుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడి యువకుడికి గాయాలైన సంఘటన హుమాయం నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫస్ట్ లాన్సర్ లో చోటుచేసుకుంది. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ అహ్మద్ నగర్‌లోని ఫస్ట్ లాన్సర్‌లో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన సాజిద్ ఖాన్ తన ద్విచక్రవాహనంపై అటువైపుగా వచ్చాడు. అకస్మాత్తుగా పోలీసుల తనిఖీలను గమనించిన సాజిద్.. పోలీసుల నుంచి తప్పించుకుని వెళ్లాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నంచేయగా.. ప్రమాదవశాత్తూ బైక్‌పై కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో సాజిద్ ముక్కుకు గాయమైంది.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## మాగనూర్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్.




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూరు మండలం ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతంగాని ప్రభుత్వం వెంబడి ఆదుకోవాలి అని మాగనూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది ఆరు నెలలపాటు కష్టపడి పండించిన పంట నిన్న కురిసిన అకాల వర్షాలకు వరి ధాన్యం పూర్తిగా తడిసిపోవడం జరిగింది వర్షం వల్ల తడిసిన పంటను రైస్ మిల్లు యజమానులు తేమశాతని ఆసరాగా చేసుకుని వడ్ల కొనుగోలు చేస్తే ఏమాత్రం సహించేదే లేదు కచ్చితంగా రైతుల తడిసిన వడ్లను ఏ మాత్రం తరుగు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి అదేవిధంగా మాగనూర్ మండలంలో పిడుగుపాటుకు వ్యవసాయ పొలం దగ్గర ఉన్న ఎద్దులు చనిపోయిన రైతం గానికి ప్రభుత్వం వెంబడే తక్షణ సాయం కింద 50000 చెల్లించాలి

# ప్రభుత్వం రైతులకు సమయానికి సంచులు అందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 రైతులకు సమయానికి సంచులు అందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సోమవారం మక్తల్ జాతీయ రహదారిపై ధర్నా చేసి నిరసన తెలిపారు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించిన రైతులకు తగిన న్యాయం చేయాలని వర్ష లా కారణంగా ధాన్యం తడిస్తే నష్టపోతామని తొందరగా ధాన్యం కొనుగోలు చేసి తమకు తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్తిక అద్భుత విజయంతో దళిత సమాజం గర్వపడింది



నివాస్ న్యూస్ ప్రతినిధి.

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల ప్రాంతానికి చెందిన స్వార్తిక పీయూసీ పరీక్షలో 1000లో 974 మార్కులు సాధించి విజయ సాధనలో ఓ అద్భుతం నమోదు చేశారు. ఈ విజయం, దళిత సమాజం కోసం గొప్ప గర్వకారణంగా మారింది. ఆమె కృషి, పట్టుదల, మరియు లక్ష్యానికి నిబద్ధత చూపిస్తూ, యువతకు ఒక ప్రేరణగా నిలిచారు. ఈ సందర్భంగా, కృష్ణ బ్రాహ్మణ సమాజం కృష్ణ గ్రామంలోని శివాలయంలో స్వార్తిక ని సన్మానించింది. ఈ సన్మాన కార్యక్రమంలో, నారాయణ భట్, శ్రీపాద్ భట్, నరసింహాచార్, గిరీష ఆచార్, గిరీయాచార్, శరత్ కుమార్ శిక్షకులు వాసుదేవాచార్, గురురాజ ఆచార్ వంటి పలువురు ప్రముఖులు ఆమెకు ఆశీర్వచనాలు అందించారు. శాంత దీక్షిత్, భారతీబాయి వంటి మహిళా నాయకులు కూడా కుంకుమ పెట్టి స్వార్తిక కి ఆశీర్వాదాలు ఇచ్చారు. ఈ విజయం, దళిత సమాజానికి మాత్రమే కాకుండా, ప్రతి యువతకు ఒక మంచి ఉదాహరణ. భవిష్యత్తులో, స్వార్తిక ఎంతో స్థాయిలో ఎదగాలని కోరుకుంటున్నాము

# కుంగ్ ఫూ కరాటే పోటీల్లో మండపేటకు పతకాల పంట

మండపేట (కోనసీమ) : న్యూ డ్రాగన్ చైనీస్ కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్ పిట్టా రాజబాబు వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు కుంగ్ ఫు కరాటే పోటీల్లో పతకాల పంట పండించారు. రాజానగరం మండలం తుంగపాడులోని శిరిడి సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్టేట్ కుంగ్ ఫు అండ్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ 2025 పోటీల్లో మండపేట నుంచి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 16 మంది విద్యార్థులు ఎల్లో బెల్ట్ నుంచి బ్రౌన్ బెల్ట్ వరకూ కటాస్ విభాగంలో పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలను దక్కించుకున్నారు. స్పేరింగ్ విభాగంలో డి రాకేష్ (బ్లూ బెల్ట్) మొదటి స్థానం, పి సాయి, ఎల్. సిద్దు (గ్రీన్ బెల్ట్‌లు) మొదటి స్థానాలను సాధించారు. అలాగే సిహెచ్ తరుణ్ గోవింద్ (ఎల్లో బెల్ట్) మొదటి స్థానం, జి యజ్ఞేశ్వర రెండవ స్థానం గెలుచుకున్నారని మాస్టర్ రాజబాబు తెలిపారు.

# అధికారిక నివాసంలో మంత్రి సీతక్క ను కలిసిన చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ సీత దయాకర్ రెడ్డి సభ్యులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28

తెలంగాణ ప్రభుత్వం బాలల హక్కుల కమిషన్ ను నియమించిన అనంతరం మొదటిసారిగా కమిషన్ ఛైర్పర్సన్ సీత దయాకర్ రెడ్డి మరియు సభ్యులు మంత్రి సీతక్క ని మినిస్టర్ అధికారిక నివాసమైన ప్రగతిభవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ మరియు సభ్యులు మంత్రి సీతక్క కి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తొలిసారి భేటీ అయిన బాలల హక్కుల కమిషన్ సభ్యులను మంత్రి సీతక్క అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసి కమిషన్ కి మంచి పేరు తీసుకురావాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు

# పెద్దపల్లిలో హత్య వివరాలు వెల్లడించిన డీసీపీ



పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 28

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో జరిగిన యువకుడి హత్యపై డీసీపీ కరుణాకర్ వివరాలు వెల్లడించారు. నిందితుడు సంతోష్ భార్యతో మృతుడు కుమార్‌కు వివాహేతర సంబంధం ఉందని ఆయన తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని వెల్లడించారు. దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు బయటకు వస్తాయని పేర్కొన్నారు.

# పాకిస్తాన్ యూట్యూబ్ ఛానెల్లను బ్యాన్ చేసిన భారత ప్రభుత్వం

YouTube Account Blocking Orders issued

| Sl. No. | Name of the YouTube Channel | YouTube Handle | URL | No. of Subscribers |
|---|---|---|---|---|
| 1 | Dawn News | @dawnnewspakistan | https://www.youtube.com/@dawnnewspakistan/videos | 1.96M |
| 2 | Irshad Bhatti | @IrshadBhatti01 | https://www.youtube.com/@IrshadBhatti01 | 827K |
| 3 | SAMAA TV | @Samaatv | https://www.youtube.com/@Samaatv | 12.7M |
| 4 | ARY NEWS | @ArynewsTvofficial | https://www.youtube.com/@AryNewsTvofficial | 14.6M |
| 5 | BOL NEWS | @BOLNewsofficial | https://www.youtube.com/@BOLNewsofficial | 7.85M |
| 6 | Raftar | @raftartv | https://www.youtube.com/@raftartv | 804K |
| 7 | The Pakistan Reference | @ThePakistanReference | https://www.youtube.com/@ThePakistanExperience | 288K |
| 8 | Geo News | @geonews | https://www.youtube.com/@geonews | 18.1M |
| 9 | Samaa Sports | @SamaaSports | https://www.youtube.com/samaasports/videos | 73.5K |
| 10 | GNN | @gnnhdofficial | https://www.youtube.com/@gnnhdofficial | 3.54M |
| 11 | Uzair Cricket | @UzairCricket786 | https://www.youtube.com/@UzairCricket786 | 288K |
| 12 | Umar Cheema Exclusive | @UmarCheemaExclusive | https://www.youtube.com/@UmarCheemaExclusive | 125K |
| 13 | Asma Shirazi | @AsmaShiraziofficial | https://www.youtube.com/@AsmaShiraziofficial | 133K |
| 14 | Muneeb Farooq | @muneebfarooqofficial | https://www.youtube.com/@muneebfarooqofficial/videos | 165K |
| 15 | SUNO News HD | @SUNONewsHD | https://www.youtube.com/@SUNONewsHD/videos | 1.36M |
| 16 | Razi Naama | @razinaama | https://www.youtube.com/@razinaama | 270K |
| | Total Subscribers | | | 63.08M |

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28

కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడిపై తప్పుడు వార్తలు ప్రచారం చేసినందుకు హోంశాఖ సిఫార్సు మేరకు పాకిస్తాన్‌కి చెందిన 16 యూట్యూబ్ ఛానెల్‌లను బ్యాన్ చేసిన భారత ప్రభుత్వం

# వ్యవసాయ మార్కెట్లో దారుణ హత్య



పెద్దపల్లి నివాస్ న్యూస్ ఏప్రిల్ 28

పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్లో దారుణ హత్య జరిగింది. స్థానికంగా నివసించే పొలం కుమార్ (40) అనే వ్యక్తిని అప్పన్నపేటకు చెందిన ఓ యువకుడు కత్తితో గొంతు కోసి చంపాడు. ప్రాథమిక సమాచారం మేరకు, ఈ హత్యకు అక్రమ సంబంధమే కారణమని అనుమానిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# భూభారతి భూమి అవగాహన సదస్సు కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యే






నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన భూ భారతి భూమి పై ఉన్న హక్కుల రికార్డు చట్టం 2025పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి మరియు ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుకు తన జీవితంలో తనకు తెలియకుండా ముడిపడిన అంశము తన భూమి, ఆ భూమి ఎంత ఉందో తెలిపేది పాసు బుక్ గతంలో ఆ పాస్ బుక్ కి మరియు రైతుకి మధ్య బంధాన్ని తెంచేసి ఆ దరిద్రానికి పార్ట్ బి. అని పేరు పెట్టి ఎందరో రైతుల ఉసురు పోసుకున్నారు అని అన్నారు గతంలో ఎవరైనా రైతులు గత పాలకులకు అడ్డుపడితే వారి భూములను ధరణి పార్ట్ బి లో పెట్టించిన వారి భూములను అడ్డీకి పావు సెరులా కొట్టేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అని అన్నారు పీసీసీ అధ్యక్షులుగా మన గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు పాదయాత్ర చేస్తున్న సమయంలో రైతుల భూ సమస్యల గురించే ఎక్కువ వినతులు వచ్చినందుకు రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండలానికి చెందిన రెట్కతులు, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిచాలీ: జిల్లా కలక్టర్





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (68) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆదేవిధంగా ప్రజాభవన్ నుండి వచ్చే ధరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భవిష్యత్తు భరోసాగా ఆయిల్ ఫామ్ తోటల సాగు

హనుమకొండ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూర్ విలేజ్ రైతు వేదికలో కేన్ బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి మధులిక, డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్, సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి, కేవన్ బయోసైన్సెస్ జీఎం హేమంత్ కుమార్ పాల్గొని ఆయిల్ ఫామ్ రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ మధులిక మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు ఆందోలన పడాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100% భరోసా కల్పిస్తుందని తెలిపారు. కేన్ బయో సెన్సెస్ డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఇంకా విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. సాగు చేసే రైతులకు ఆయిల్ ఫామ్ టన్నుకు ధర రూ.21,000 ఉంది అని తెలిపారు. ప్రస్తుతానికి రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, మరొకటి ఎల్కతుర్తి మండలంలోని బావపేట్ గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని కూడా ములుగులో



నిర్మిస్తామని తెలిపారు. ఎరువుల నీటి యజమాన్య పద్ధతులపై అవగాహన సైంటిస్ట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతులు డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మధులిక, కేన్ బయో సైన్స్ ప్రతినిధి హేమంత్ కుమార్, డిస్ట్రిక్ట్ మేనేజర్ రంజిత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మహిపాల్ ఏఈఓ ప్రశాంత్ లతో పాటు పలువురు ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# వార్డు ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

## కార్పొరేటర్ జనసేనపార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి

గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 28

మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 64వ వార్డు గొడ్డువానిపాలెం గ్రామం నడిగట్ల నరసాయమ్మ అనారోగ్యంతో బాధపడుతు నడవలేని స్థితిలో ఉండడం వలన స్థానిక నాయకులు 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి తెలియజేశారు వెంటనే ఆయన స్పందిస్తూ, నరసాయమ్మ నడిచేటప్పుడు ఇబ్బంది అవుతుందని కార్పొరేటర్ గోవిందరెడ్డి గ్రహించి మనసు చలించిపోయి తన సొంత ఖర్చులతో వీల్ చైర్ తక్షణమే అందజేసి అనారోగ్య సమస్య వల్ల నడవడానికి ఇబ్బందులు పడుతున్న నరసాయ్యమ్మకు ధైర్యాన్ని నింపారు. గొడ్డవానిపాలెం నాయకులు గ్రామస్తులు పెద్దలు కార్పొరేటర్ గోవిందరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టి తీసుకు వచ్చిన వెంటేనే తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 64 వ వార్డు ప్రెసిడెంట్ చోడి పిల్లి ముసలయ్య గొడ్డువానిపాలెం నాయకులు నడిగంటల ప్రసాదు గొడ్డ విజయ్ వీర బాబు, గ్రామ పెద్దలు మహిళలు జనసేన నాయకులు పాల్గొన్నారు.



# గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ




**సికింద్రాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

ఏ1 కోచ్‌లో 11 తులాల బంగారం చోరీ చేసిన దుండగులు సికింద్రాబాద్ జీఆర్‌పీ పీఎస్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు.. వైజాగ్ నుంచి హైదరాబాద్ వచ్చిన గోదావరి ఎక్స్‌ప్రెస్

# ఈనెల 30న 10వ తరగతి పరీక్ష ఫలితాలు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నా రు. ఇప్పటికే పక్క రాష్ట్రం ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదలయ్యాయి తెలంగాణలో ఇంటర్ రిజల్ట్స్ వచ్చేశాయి. కానీ, పదో తరగతి ఫలితాలు వెల్లడి ఆలస్యం కావటంతో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. అయితే, తాజాగా.. ఫలితాల విడుదల తేదీపై క్లారిటీ వచ్చేసింది. తెలంగాణలో ఈనెల 30వ తేదీన పదవ తరగతి పరీక్షల ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. అధికారులు ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విడుదల చేసే అవకాశం ఉంది. వాస్తవానికి వారం రోజుల క్రితమే టెన్త్ మూల్యాంకన ప్రక్రియ, మార్కుల కంప్యూటరీకరణ, పలు దఫాలుగా సమాధాన పత్రాలు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. అయితే, విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధీనంలోనే ఉంది. ఈ కారణంగా ఆయన చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేయించాలని అధికారులు భావించారు. ఈ విషయంపై ఇటీవల రేవంత్ రెడ్డిని విద్యాశాఖ ఉన్నతాధికారులు కలిసి ఫలితాల విడుదల విషయంపై చర్చించారు. ఈ క్రమంలో ఫలితాల విడుదల బాధ్యత డిప్యూటీ సీఎంకు అప్పగించినట్లు తెలిసింది. దీంతో ఈ మేరకు ఫలితాల విడుదలపై అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# తన భూమిని పట్టా భూమిగా మార్చాలని యువకుడి వినూత్న నిరసన!

## చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ నిరసన

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మంగళపల్లి గ్రామంలో తన భూమిని పట్టా భూమిగా మార్చాలని ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్న అధికారులు స్పందించడం లేదని భూమిలోని చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ నిరసన వ్యక్తం చేసిన యువకుడు

# కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

కేటీఆర్ పై బంజారాహిల్స్ పీఎస్‌లో నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు రేవంత్ రెడ్డి ఢిల్లీకి రూ.2500 కోట్లను పంపించారన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదు ఈ మేరకు కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేసిన కేటీఆర్ ఇరువైపుల వాదనలు విని కేసును కొట్టేసిన తెలంగాణ హైకోర్టు.

# భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనం

కోటవురట్ల : భూసార పరీక్షలతో మట్టిలో పోషకాల స్థాయి తెలుసుకొని అవసరమైన ఎరువుల మోతాదు నిర్ణయించుకోవడంతోపాటు పర్యావరణ కాలుష్యం నివారించుకోవచ్చునని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.ఉమాప్రసాద్ సూచించారు. గురువారం రాజుపేట గ్రామంలో ఎస్ఐ శాఖ సిబ్బంది మట్టి నమూనా సేకరణ చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షలతో రైతులకు పలు విధాలుగా లాభాలు చేకూరుతాయని, ఈ పరీక్షలు ధర ఎరువుల మోతాదులు, పంటల రకాల ఎంపికతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడే పద్ధతుల గురించి రైతులందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు,

# అన్నంలో పురుగులు హాస్టల్లో ఎలుకలు




**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

మమ్మల్ని కాపాడండి సార్ అంటు రహస్యంగా వేడుకుంటున్న " కేఎస్ఎన్ " ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు. అన్నంలో పురుగులు, పిల్లలు కరువడానికి ఎలుకలు రావడం పై పలువురు తల్లీ తండ్రులు వాపోతున్నారు. ఏకైక మహిళా డిగ్రీ కాలేజీ నిర్వహణ అంధకారంలోకి. ఎలుకలు కొరకడంతో కాలేజ్ పై అధికారులు సైతం ఆగ్రహం, గతంలో కలెక్టర్ నివేదిక ఇచ్చిన ప్రిన్సిపాల్.

# ఒకే జైలులో పీఎస్ఆర్, వంశీ టీడీపీ నేత బుద్దా వెంకన్న ఆసక్తికర ట్వీట్




**విజయవాడ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

విజయవాడ జిల్లాలో రిమాండ్ ఖైదీలుగా ఉన్న పీఎస్ఆర్ ఆంజనేయులు, వల్లభనేని వంశీ ఇద్దరినీ ఒకే జైలు గదిలో ఉంచాలని కోరిన టీడీపీ నేత బుద్దా వెంకన్న రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారంటూ ఎక్స్‌లో బుద్దా పోస్టు వివిధ కేసుల్లో అరెస్టయిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న విషయం విదితమే. గతంలో వీరిద్దరి మధ్య వైరం ఉండేది. ఒకరిపై మరొకరు తీవ్రస్థాయి ఆరోపణలు చేసుకున్నారు. అయితే, ఈ తాజా పరిణామాల నేపథ్యంలో విజయవాడ టీడీపీ నేత బుద్దా వెంకన్న 'ఎక్స్' వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న పీఎస్ఆర్, వంశీలను ఒకే జైలు గదిలో ఉంచాలని బుద్దా కోరారు. ఈ మేరకు జైలు సూపరింటెండెంట్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ పెట్టారు. వల్లభనేని వంశీకి జైలులో ఎవరైనా తోడు కావాలని, పీఎస్ఆర్ ఆంజనేయులు ఎక్కడ ఉన్నా తన పక్కన ఎవరో ఒకరు ఉండాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. కావున వీరిద్దరినీ జైలులోని ఒకే గదిలో ఉంచాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# నేషనల్ వర్సిటీలో ఇంటర్ చదివే అవకాశం.. వచ్చేనెల 3 వ తేది నుంచి దరఖాస్తులు



**తిరుపతి నివాస్ న్యూస్ ఏప్రి ల్ 28**

తిరుపతి జిల్లా విద్యార్థులకు నేషనల్ యూనివర్సిటీలో ఇంటర్మీడియెట్ చదివే అవకాశాన్ని తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీ కల్పిస్తోంది. పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియెట్ కోర్సులో (పాక్‌శాస్త్ర) చేరేందుకు అవకాశం కల్పిస్తుంది వచ్చే నెల 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఇందులో ఇంగ్లిషు, హిందీ, సంస్కృతం, తెలుగు మాధ్యమాలు ఉంటాయన్నారు. ఇంటర్మీడియెట్ కోర్సుల్లో కంప్యూటర్, గణితం, హిస్టరీ, వ్యాకరణం, సాహిత్యం, జ్యోతిష్యం, పిలాసఫీ, యోగా వంటి సబ్జెక్టుల్లో బోధన ఉంటుందని పేర్కొన్నారు. నూతన విద్యావిధానంలో భాగంగా జాతీయ సంస్కృత వర్సిటీలో పాక్‌శాస్త్ర కోర్సులలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్టు తెలిపారు. జాతీయ సంస్కృత వర్సిటీలో ఇంటర్మీడియెట్ కోర్సులు చేరదలుకున్న విద్యార్థులు వచ్చే నెల 3వ తే దీ నుంచి వర్సిటీ వెబ్‌సైట్ www.nsktu.ac.inలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేని విద్యార్థులకు కోసం వర్సిటీలో అకడమిక్ సెక్షన్‌లో ఏర్పాటు చేసిన హెల్ఫ్ డెస్క్‌ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తల్లిదండ్రులం ఐక్యత ను చాటుదాం.. పిల్లల కు ఉన్నత విద్య అందిద్దాం.. అక్షరం ఓ ఆయుధం... ఇదే మా పిల్లల భవిష్యత్ .. భవితవ్యం..".

ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (రిజిస్టర్ నెంబర్ 6/2022) ఆంధ్ర ప్రదేశ్ కమిటీ. Our PAAP CONTACT PHONE NUMBERS... 9133366449...091 9100827229...0919949797675...091 6305313558....091 89191 26847 0919849575343 .... లిం91 98494 02074...091 96528 30189.....091 97033 26026....091 98499 56953....

# తెలంగాణ రాష్ట్రానికి నెంబర్ 1 విలన్ కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు

**హనుమకొండ నివాస్ న్యూస్**



ఏప్రిల్ 28 మొదట జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషంపాటు మౌనం పాటించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణను 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్ లాల్ నెహ్రూ అయితే.. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. మళ్లీ అదే కాంగ్రెస్ నిరంకుశంగా అణిచివేసిందని మండిపడ్డారు. అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీనే అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఇక, తెలంగాణ పదాన్ని చంద్రబాబు నిషేధించారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పదాన్ని నిషేధించారు. స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించారు అని కేసీఆర్ చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. అభివృద్ధి ఆగిపోయిందని కేసీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారని ప్రశ్నించారు. గోల్ మాల్ చేయడంలో కాంగ్రెస్ పార్టీని మించినోడు లేడన్నారు. ఎన్నికల్లో అన్ని అబద్ధపు హామీలిచ్చారని మండిపడ్డారు. ఉన్న గాంధీలు.. లేని గాంధీలు తెలంగాణకు వచ్చి చప్పట్లు కొట్టారు.. డ్యాన్సులు చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదివేలు అంటే.. కాంగ్రెస్ నేతలు 15 వేలు అన్నారు. పెన్షన్లు రూ. 2 వేలు ఇస్తుంటే రూ. 4 వేలు ఇస్తామన్నారు. ఇంట్లో ఇద్దరికీ పెన్షన్ ఇస్తామన్నారు. వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తామన్నారు. చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్నారు. 2 లక్షల రుణమాఫీ అన్నారు. ఇవన్నీ హామీలు అమలు చేశారా? ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పేదల పెళ్లి కోసం కేసీఆర్ రూ. లక్ష ఇస్తే.. తాము తులం బంగారం కూడా ఇస్తామన్నారు. ఎక్కడైనా ఇస్తున్నారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి మించి హామీలు ఇస్తున్నారు ఎలా అమలు చేస్తారంటే.. ఇప్పటి ఆర్థిక మంత్రి.. 125 ఏళ్ల పార్టీ తమదని.. తాము హామీలన్నీ అమలు చేస్తామని చెప్పారని కేసీఆర్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు తప్ప ఏ హామీ అమలు కావడం లేదన్నారు. ఉచిత బస్సు పథకాన్ని మహిళలే వద్దంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ అడ్డమైన హామీలను ఇచ్చి మోసం చేసిందని కేసీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు చెప్పిన మాటలు నమ్మి జనం బోల్తా పడ్డారని అన్నారు. కేసీఆర్ మాట్లాడితే నిందలు వేస్తున్నారన్నారు. మంచిగా ఉన్న తెలంగాణను బొందలో పడేశారని కాంగ్రెస్ సర్కారుపై మండిపడ్డారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగుండేనని.. ఆదాయం కూడా బాగా వచ్చిందని కేసీఆర్ తెలిపారు. తాము అభివృద్ధి పథంలో నడిపిన తెలంగాణను ఇప్పుడు చూస్తే ఆవేదన కలుగుతోందన్నారు. తన మనసు బాగోలేదన్నారు. తన కళ్ల ముందే తెలంగాణ ఇలా కావడం ఆవేదన కలిగిస్తోందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ భూముల ధరలు ఎట్లుండే.. ఇప్పుడేలా ఉన్నాయని ప్రశ్నించారు. అప్పుడు కొనేటోళ్లున్నా.. అమ్మే వాళ్లు తక్కువగా ఉన్నారని.. కానీ, ఇప్పుడు కొనేవాళ్లే లేరని అన్నారు. కేసీఆర్ పక్కకు వెళ్లగానే తెలంగాణ ఇలా అయిపోయిందన్నారు. తాము 24 గంటలు విద్యుత్ అందించామని.. ఇప్పుడెందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కరెంటు కోతలతో మోటర్లు కాలుతున్నాయని.. పంటలు ఎండుతున్నాయని కేసీఆర్ అన్నారు. ప్రజలకు మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేసే దిక్కులేదన్నారు కేసీఆర్. రైతులు దోపిడీకి గురవుతున్నారని న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కేసీఆర్ అన్నారు. ప్రభుత్వ జాగాల్లో పేదలు గుడిసెలు వేసుకుంటే.. తాము పట్టాలు ఇచ్చామన్నారు. తమ హయాంలో చెరువుల పూడికకు బుల్‌డోజర్లు ఉపయోగిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లు కూల్చేందుకు వాడుతున్నారని మండిపడ్డారు. దేశంలో తెలంగాణను నెంబర్ 1 స్థానంలో తాము నిలబెడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 14వ స్థానానికి పడిపోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి టైమివ్వలేదంటారని.. తాము ఇప్పటివరకు మాట్లాడలేదని అన్నారు. ఇప్పుడు ఊరుకునేది లేదన్నారు. ఆవేశంతో కాదు ముళ్లును ముళ్లతోనే తీయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో కొందరు పార్టీ శ్రేణులు కేకలు వేస్తూ కేరింతలు కొట్టారు. సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. దీంతో ప్రసంగానికి అంతరాయం కలిగిస్తున్నారంటూ కేసీఆర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు అరిచేవాళ్లు మనవాళ్లేనా అంటూ కేసీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బుద్ధి లేదా? అంటూ మండిపడ్డారు.

# మరోసారి కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్ తిప్పికొట్టిన భారత్

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**




జమ్మూ కశ్మీర్‌లోని కుప్వారా, పూంచ్ జిల్లాల్లో నియంత్రణ రేఖ (LOC) వెంబడి పాకిస్తాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఏప్రిల్ 27, 28 తేదీల మధ్య రాత్రి జరిగిన ఈ సంఘటనలో, పాకిస్తాన్ ఆర్మీ కవ్వింపు లేకుండా చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపింది ఈ క్రమంలో వెంటనే స్పందించిన భారత సైన్యం దాడులను తిప్పికొట్టింది. కుప్వారా జిల్లాలోని కేరన్ సెక్టార్‌లో, పూంచ్ జిల్లాలోని కృష్ణఘాటి సెక్టార్‌లో ఈ కాల్పులు జరిగాయి. పాకిస్తాన్ సైన్యం రాత్రి సమయంలో భారత సైనిక పోస్టులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు ప్రారంభించింది. సమాచారం ప్రకారం, పాకిస్తాన్ సైన్యం చిన్న ఆయుధాలతో పాటు ఆటోమేటిక్ రైఫిల్స్‌ను కూడా ఉపయోగించింది.

కాల్పుల విరమణ ఒప్పందం

ఈ దాడులు దాదాపు గంటసేపు కొనసాగాయి. అయితే, భారత సైన్యం తమ ప్రాంతాల నుంచి తగిన రీతిలో స్పందించి, పాకిస్తాన్ దాడులను విఫలం చేశాయి. ఈ సంఘటనలో భారత వైపు ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం నమోదు కాలేదని అధికారులు తెలిపారు. 2003లో భారత్, పాకిస్తాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం, సరిహద్దులో శాంతిని నెలకొల్పడానికి ఒక కీలకమైన నిర్ణయంగా పరిగణించబడుతుంది. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని పదేపదే ఉల్లంఘిస్తోంది. 2021లో రెండు దేశాలు కాల్పుల విరమణను మరోసారి అంగీకరించినప్పటికీ, పాకిస్తాన్ తరచూ ఈ ఒప్పందాన్ని అతిక్రమిస్తోంది. కుప్వారా, పూంచ్ వంటి సున్నితమైన ప్రాంతాల్లో ఈ ఉల్లంఘనలు ఎక్కువగా జరుగుతున్నాయి.భారత సైన్యం స్పందన

భారత సైన్యం ఎల్లప్పుడూ సరిహద్దు వెంబడి అప్రమత్తంగా ఉంటుంది. ఈ సంఘటనలో కూడా, పాకిస్తాన్ కాల్పులకు భారత సైనికులు వెంటనే బదులిచ్చారు. భారత సైన్యం తమ ఆయుధాలతో పాకిస్తాన్ పోస్టులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపింది. దీంతో పాకిస్తాన్ దాడి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలో భారత సైన్యం సరిహద్దులో శాంతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటన తర్వాత కూడా సరిహద్దులో భారత సైన్యం అప్రమత్తంగా ఉందన్నారు.

సరిహద్దులో ఉద్రిక్తత

జమ్మూ కశ్మీర్‌లోని LOC వెంబడి ఉద్రిక్తతలు గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. పాకిస్తాన్ తరచూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం, ఉగ్రవాదులను చొరబడేలా ప్రోత్సహించడం వంటి చర్యలు ఈ ఉద్రిక్తతలకు కారణమవుతున్నాయి. భారత సైన్యం ఈ రెండు రకాల దాడులను కూడా తిప్పికొడుతోంది. ఈ సందర్భంగా కూడా, భారత సైన్యం తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించింది.

# బర్లీ పొగాకును వెంటనే కొనాల్సిందే

పర్చూరు (బాపట్ల జిల్లా) :**నివాస్ న్యూస్ ప్రతినిధి**




నల్లబర్లీ పొగాకుని తక్షణమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య డిమాండ్ చేశారు. పర్చూరులోని అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపంలో, ఇంకొల్లులో గర్ల్స్ హైస్కూల్లో సోమవారం పొగాకు రైతులతో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వి కృష్ణయ్య మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు అల్లాడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. నల్లబర్లీ పొగాకుని టుబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పొగాకుని కొనుగోలు చేయకపోతే మే 5న సిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. విదేశాల్లో నల్లబర్లీ పొగాకుకి మంచి గిరాకీ ఉందన్నారు. ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల్లో అధిక ఆదాయాలు పొందుతున్న ఐటిసి, దక్కన్, జిపిఎ, రిలయన్స్, మహాలక్ష్మి, బొమ్మిడాల తదితర కంపెనీలు పొగాకుని కొనుగోలు చేసేలా వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సుల్లో నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, ఉపాధ్యక్షులు వి హనుమారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పర్చూరు ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

వేసవి సెలవుల దృష్ట్యా కడప డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు డీఎం దిల్లేశ్వరరావు తెలిపారు. కడప డిపో నుంచి గోవా, ఊటీ, వేలాంగణి, అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మే 9వ తేదీ గోవాకు ఇంద్ర బస్సు సర్వీసు, ఊటీకి వయా బెంగళూరు, మైసూరు మీదుగా సూపర్ లగ్జరీ, వేలాంగణికి వయా నాగపట్నం మీదుగా ఇంద్ర బస్సులు బయలుదేరతాయని చెప్పారు. మే 11న కడప డిపో నుంచి అరుణాచలానికి రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని సూచించారు.

# నీటికుంటలో పడి మృతి చెందిన చిన్నారులకు నివాళి అర్పించిన టీడీపీ నాయకులు




**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

అనంతపురం జిల్లా శెట్టూరు మండలం యాటకల్లు గ్రామ సమీపంలో ఉన్న క్వారీ గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన గోళ్ళ గ్రామానికి చెందిన జయంతి (16), చాపిరి గ్రామానికి చెందిన దర్శిని (06) లకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు అమరా రామమోహన్, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్ నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తాము, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.చిన్నారుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే అమిలినేని గారు ఆర్ధిక సాయం అందజేశారు..

# క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

శెట్టూరు మండల పరిధిలోని యాటకల్లు– గొల్లపల్లి మధ్య ఉన్న క్వారీ ( కంకర మిషన్) వద్ద ఉన్న భారీ గుంతలో ప్రమాదవశాత్తు పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్లు సమాచారం...

# ట్రాక్ అండ్ ట్రేస్ విధానంపై కమిటీ ఏర్పాటు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో: మద్యం సరఫరాపై పూర్తి స్థాయి పర్యవేక్షణకు ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని తీసుకురావాలని భావిస్తున్న ప్రభుత్వం, ఇందుకోసం వివిధ శాఖాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో ఎక్సైజ్‌శాఖ నుంచి డైరెక్టర్, ఆర్థికశాఖ నుంచి అదనపు కార్యదర్శి, ఐటిఇ అండ్ సి శాఖ నుంచి డైరెక్టర్ (కమ్యూనికేషన్స్), ఐఅండ్‌సి శాఖ నుంచి అదనపు డైరెక్టర్‌ను కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ విషయ నిపుణులు కావాలని భావిస్తే ఒకరిని నియమించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీ ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ నుంచి ప్రతిపాదన కోసం అభ్యర్థన (ఆర్‌ఎఫ్‌పి)ను స్వీకరించి, 15 రోజులలోగా తన సిఫార్సులను సమర్పించాలని ఆదేశించారు.

# గొర్లకి కావలికి వెళ్లిన కానిస్టేబుల్ పై కత్తులతో దాడి చేసి 70 గొర్లను ఎత్తుకెళ్లిన దుండగులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

హైదరాబాద్ – హయత్ నగర్ కొహెడలో గొర్లకి కావలి ఉన్న ఇద్దరిపై కత్తులతో దాడి చేసి 70 గొర్లను ఎత్తుకెళ్లిన దుండగులు కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నవీన్ అనే కానిస్టేబుల్‌కు కత్తి పోట్లు తండ్రికి అనారోగ్యం కారణంగా గొర్రెల మందకాడికి కావలిగా వెళ్ళిన కానిస్టేబుల్ నవీన్.

# శ్రీ వర సిద్ధి వినాయక ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను తనిఖీ చేసి నిబంధనలు విరుద్ధంగా ఉన్నందున సీజ్ చేసిన జిల్లా వైద్య అధికారి.




**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సి. ఉమా గౌరీ క్లినికల్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ఎస్టాబ్లిష్‌మెంట్స్ అక్ట్ ( సి ఈ ఏ ) ప్రకారం ఉన్న నిబంధనలు మరియు సెక్షన్ల ప్రకారం, అవసరమైన రిజిస్ట్రేషన్ పాటించకపోవడం వలన, మల్కాజ్గిరి ప్రాంతంలో ఉన్న ఎం /ఎస్ శ్రీ వర సిద్ధి వినాయక ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను తనిఖీ చేసి నిబంధనలు విరుద్ధంగా ఉన్నందున సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో, మల్కాజ్గిరి డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా శోభ రాణి పాల్గొన్నారు

# ఉగ్రవాదం నశించాలని కాశ్మీర్లోని ఫెల్లామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ




**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ**

మేడ్చల్ జిల్లా : కుషాయిగూడ టూవీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియోషన్ / ఆటో మెబైల్ అసోసియోషన్ ఆధ్వర్యంలో రాధికా క్రాస్ రోడ్ నుంచీ ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్ వరకు శాంతి ర్యాలీనీ నిర్వహించారు. భారత పర్యాటకులపై కాశ్మీర్ లోని పహల్గాం/బైసరాన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన దాడిహేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఖబడ్దార్ పాకిస్థాన్ ఖబడ్దార్, భారత్ మతాకి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం మృతుల ఆత్మకు శాంతి కలగాలని, దుఃఖంతో విలపిస్తున్న మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ టూవీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియోషన్ నాయకులు బుద్ధుడు, యస్ కే చంటి,భేతాళ క్రిష్ణ, బుల్లెట్ భాష,మహేష్,శ్రీనివాస్,శ్రీకాంత్, మోహన్, కృష్ణా, శివ,సురేష్,ప్రభాకర్ చారి,రాంబాబు,ఆటో మెబైల్ అసోసియోషన్ సంతోష్,ప్రదీప్, శ్రీను, రవి, నాగరాజు ,శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి : కలెక్టర్

అమలాపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఒ రాజకుమారి,డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు ఎస్.మధుసూదన్, జయచంద్రగాంధీ, ఎస్‌డిసి కృష్ణమూర్తిలతో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలకు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పరిష్కారాలను చూపాలని, ఏఒక్క అర్జీని సరైన కారణాలు చూపకుండా పరిష్కరించినట్లు ఎండార్స్‌మెంట్ చేయరాదని అన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్ర స్థాయిలో అర్జీదారుల సమక్షంలో విచారించి ఆమోదయోగ్యంగా పరిష్కరించాలన్నారు. ఉన్నతాధికారులు సిఫార్సు చేసిన అర్జీలను నాణ్యతతో పరిష్కరిం చాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహిం చేది లేదని ఆయన స్పష్టం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

# గడువు లోపు వెళ్లకపోతే మూడేళ్లు జైలు, 3 లక్షలు జరిమానా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**



భారత్ లో ఉంటున్న పాకిస్థాన్ పౌరులకు కేంద్ర ప్రభుత్వం మరో బిగ్ షాక్ ఇచ్చింది. డెడ్ లైన్ లోగా పాకిస్తాన్ పౌరులు దేశం వీడకపోతే వారిని జైలుకి పంపిస్తామని కేంద్రం వార్నింగ్ ఇచ్చింది. అంతేకాదు 3 లక్షల రూపాయలు జరిమానా విధిస్తామంది. ఏప్రిల్ 4న అమల్లోకి వచ్చిన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ యాక్ట్ 2025 ప్రకారం.. గడువు ముగిశాక భారత్ లో ఉన్న పాక్ పౌరులకు మూడేళ్ల జైలు లేదా 3 లక్షలు జరినిమా.. లేదా రెండూ విధించే అవకాశం ఉంది. ఇక మెడికల్ వీసాల మీద ఉన్న పాకిస్తాన్ పౌరులు ఏప్రిల్ 29వ తేదీలోగా భారత దేశం విడిచి వెళ్లాలి. పాకిస్తాన్ జాతీయులు భారతదేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం డెడ్ లైన్ కూడా విధించింది. ఈ నిబంధనల ను పాటించని వారికి అరెస్ట్, ప్రాసిక్యూషన్, మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.3 లక్షల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏప్రిల్ 22న జమ్మకశ్మీర్ లోని పహల్గాంలో పాకిస్తాన్‌తో సంబంధం ఉన్న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది మరణించారు. వారిలో ఎక్కువగా పర్యాటకులు ఉన్నారు. ఈ ఉగ్రదాడి యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆ వెంటనే భారత ప్రభుత్వం ప్రతి చర్యలకు దిగింది. పాకిస్తాన్ పై కఠినమైన ఆంక్షలు విధించింది. వెంటనే భారత్ లో ఉంటున్న పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. అందుకు డెడ్ లైన్ కూడా విధించింది. ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ జాతీయులకు 'భారతదేశం విడిచి వెళ్లండి' అంటూ నోటీసు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. సార్క్ వీసాలు కలిగి ఉన్న వారు ఏప్రిల్ 26 లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించిం ది. మెడికల్ వీసాలు ఉన్న పాకిస్తాన్ జాతీయులు ఏప్రిల్ 29 లోపు దేశం విడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఆదివారం నాటికి దేశం విడిచి వెళ్లాల్సిన 12 కేటగిరీల వీసాలలో వీసా ఆన్ అరైవల్, బిజినెస్, ఫిల్మ్, జర్నలిస్ట్, ట్రాన్సిట్, కాన్ఫరెన్స్, పర్వతారోహణ, విద్యార్థి, సందర్శకులు, గ్రూప్ టూరిస్ట్, యాత్రికులు, గ్రూప్ యాత్రికుల వీసాలు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్తాన్ పౌరులను గుర్తించి వారిని వారి దేశానికి పంపేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వా లకు ఆదేశాలు ఇచ్చారు హెూంమంత్రి అమిత్ షా.

# భిన్న వ్యాపారాలలో మహిళా సంఘాలను ప్రోత్సహించే విధంగా డి ఆర్ డి ఓ లు పని చేయాలి

గ్రామాల్లో మహిళా రక్షక టీములుగా మహిళా సంఘాలను సిద్ధం చేయాలి
సామాజిక రుగ్మతలు దురాచారాలు, వేధింపులు, బాల్య వివాహాలు
నుండి గ్రామాలను రక్షించే విధంగా మహిళా సంఘాలకి శిక్షణ ఇవ్వాలి
గతంలో మహిళలు భర్తలు కుటుంబాల మీద ఆధారపడేవారు
మహిళా స్వయం సహాయక సంఘాల పుణ్యమా అని కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆశిస్తున్నారు
మూస పద్ధతిలో కాకుండా మహిళా సంఘాలను మరింత క్రియాశీలకంగా
గ్రామాల్లో ఈ సంవత్సరంలో చేయాల్సిన పనుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాము
మే చివరిలోపు పనులను గుర్తించండి
అంగన్వాడి భవనాల నిర్మాణం కోసం తాసిల్దార్లతో సమన్వయం చేసుకొని స్థలాలను గుర్తించండి
ఒక్కో అంగన్వా డి భవన నిర్మా ణ ఖర్చు ను 15 లక్షలకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నాం
ప్రజలకు అవసరమైన, ఊరంతాటికీ ఉపయోగపడే పనులను పనుల జాతరలో భాగంగా గుర్తించాలి
అంగన్వాడి కేంద్రాల నిర్మాణం, పొలం బాటలు, పంట కాలువల వంటి పనులకు ప్రాధాన్యత నివ్వాలి
పనుల్లో నాణ్యత ఉండేలా జాగ్రత్తగా పాటించాలి
పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటాం మంత్రి సీతక్క






**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 28**

పనులు సరిగా చేయకపోతే సోషల్ ఆడిట్ కు బలి కావాల్సి వస్తుంది రంగారెడ్డి జిల్లా మాల్ గ్రామపంచాయతీకి ఆత్మ నిర్భర్ పంచాయతీ విభాగంలో జాతీయస్థాయిలో మొదటి అవార్డుకు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం గ్రామపంచాయతీలను సొంత ఆదాయ వనరులను సమకూర్చేలా తీర్చిదిద్దుతున్న అధికారులందరికీ అభినందనలు మాల్ గ్రామపంచాయతీ స్ఫూర్తిగా.. ఇతర గ్రామపంచాయతీలు స్వయం సమృద్ధి సాధించేలా కృషి చేయాలి పంచాయతీరాజ్ శాఖ 2.5 కోట్ల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది అలాంటి శాఖ లో పనిచేయడం అధికారుల అదృష్టం కానీ ఇతర శాఖల్లో పెద్ద ఎత్తున డిప్యూటేషన్ల మీద పిఆర్ సిబ్బంది పనిచేస్తున్నారు సుదీర్ఘ కాలం పాటు సెలవులోకి వెళుతున్నారు దానివల్ల సిబ్బంది కొరతతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి అందుకే సుదీర్ఘ సెలవులోకి వెళ్లడం, డిప్యూటేషన్ల పై కఠినంగా ఉంటాము పంచాయతీ కార్యదర్శుల పనితీరును డీపీవోలు నిరంతరం పర్యవేక్షించాలి గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం పెంచేలా అధికారులు పనిచేయాలి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా లేదా నమోదు చేయాలి అందుకోసం ప్రత్యేక యాప్ ను మే 1 నుంచి అందుబాటులోకి వస్తుంది గత ఏడాది మాదిరి గా కాకుండా వీలైనంత త్వరగా పనుల జాతర చేపట్టాలి మే చివరలో పనులు మొదలుపెట్టేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తాము హడావుడిగా చివర్లో పనులు చేపట్టడం. వల్ల అనుకున్న ఫలితాలు రావట్లేదు అందుకే మనము చేయాల్సిన పనులను తక్షణం గుర్తిస్తే సాంక్షన్ చేస్తాము గ్రామాల్లో చేపట్టే పనులపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తాం మంచిగా పనులు చేసే జిల్లాలను గుర్తించి సన్మానిస్తాం మాల్ గ్రామపంచాయతీకి ఆత్మ నిర్భర్ అవార్డు దక్కిన నేపథ్యంలో పి ఆర్ ఆర్ బి సెక్రటరీ లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ రోల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సృజన సురేష్ మోహన్ డిపిఓ కృష్ణారెడ్డి సీఈవో డి ఆర్ డి ఓ, శ్రీలత, సాధన డి ఎల్ పి ఓ , నరేందర్ రెడ్డి ఎంపీడీవో యాచర్మ శ్రీలత ఎం పి ఓ యా చర్మ వైవి రాజు, పిఎస్ జిపి మల్లు లను సన్మానించినమంత్రి సీతక్క

# ఎవరికైనా ఈ వ్యక్తి కనిపించినచో జవహర్ నగర్ పోలిస్టేషన్ వారికి సమాచారం ఇవ్వగలరు.

**మేడ్చల్ జిల్లాఏప్రిల్ 28,నివాస్ న్యూస్ ప్రతినిధి:–**



జవహర్ నగర్ పోలిస్టేషన్ పరిధిలోని కౌకూర్ జనప్రియా రెసిడెన్సీ, ఫ్లాట్ నెం:503 లో నివాసము ఉంటునన దంపతులు అభిషేక్ నేహామిశ్రా. నేహామిశ్రా బ్యూటీషియన్ గా స్పార్క్ అకాడమీలో పని చేస్తునది. శనివారం ఉదయం 8 గంటలకు ఎ ప్పటిలాగే ఇంటి నుండి ఉద్యోగానికి వెళుతున్నను అని చెప్పి వెళ్ళింది. రాత్రి అయిన రాకపోవడంతో తన భర్త అభిషేక్ తను పనిచేసే దగ్గరకు వెళ్ళి అడగగా నేహామిశ్రా గత ఒక నెల నుండి నేహా మిశ్రా పనికి హాజరు కాలేదని వారు అతనికి సమాచారం ఇచ్చారు. దానితో అతడు తెలిసిన బంధువులు, స్నేహితులు మరియు సుపరిచితమైన ప్రదేశాలలో వెతికిన్నప్పటికీ, ఆమె ఆచూకీ తెలియలేదు. అందువలన జవహర్ నగర్ పోలిస్టేషన్ లో పిర్యాదు చేశాడు. పిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా ఈ వ్యక్తి కనిపించినచో జవహర్ నగర్ పోలిస్టేషన్ వారికి సమాచారం ఇవ్వగలరుఅని తెలిపారు.

# కాశ్మీర్ లేకపోతే భారత్ పరిస్థితి ఏమిటి? మీకు తెలియని షాకింగ్ నిజాలు.

**ఢిల్లీ, ఏప్రిల్ 28, నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఆ ప్రాంతం కోసమే యుద్ధం మొదలైంది. ఆ ప్రాంతం కోసమే తీవ్రవాదం పుట్టుకొచ్చింది. ఆ ప్రాంతం కోసమే నేటికీ పోరాటం జరుగుతోంది. ఇప్పటికే చాలా ప్రాంతాన్ని కోల్పోయాం. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గా దాన్ని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోడానికి పోరాడుతున్నాం. ఈ నేపథ్యంలో కాశ్మీర్ ని లాగేసుకోడానికి పాక్ కుతంత్రాలు పన్నుతోంది. అక్కడ అలజడి రేకెత్తించి భూమిపై స్వర్గంలా ఉన్న కాశ్మీర్ ని చిందరవందర చేసి తన పంతం నెగ్గించుకోవాలనుకుంటోంది. ఆ అలజడితో భయపడిపోయి కాశ్మీర్ ని తమకు అప్పగిస్తారేమోననే దురాశ పాకిస్తాన్ ది. కానీ కాశ్మీర్ విషయంలో ఒక్క అంగుళం కూడా వదులుకోడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా లేదు.




అసలింతకీ కాశ్మీర్ లో ఏముంది..?

అది మన దేశానికి ఎందుకంత ప్రత్యేకత.

ప్రపంచ పటంలో భారత దేశాన్ని ఒక ప్రాణం ఉన్న ఆకారంగా భావిస్తే దానికి తలలాంటిది జమ్మూ కాశ్మీర్. ఆ ప్రాంతం లేకపోతే తలలేని మొండెం లాగా ఉంటుంది భారత పటం. కేవలం ఆకారానికే కాదు, నిజంగానే కాశ్మీర్ అనేది భారత్ కు ఆత్మలాంటిది.

కాశ్మీర్ లో ఏముంది..?

భారత్ లో అందుబాటులో ఉండే కుంకుమ పువ్వు 100 శాతం కాశ్మీర్ లోనే పండుతుంది. మన దేశం నుంచి అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియాకు ఎగుమతి అవుతున్న వాల్ నట్ 95 శాతం కాశ్మీర్ లోనే లభిస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గోల్డెన్ యాపిల్ పంట 75శాతం కాశ్మీర్ లోయలోనే పండుతుంది. శ్రీనగర్, బారాముల్లా, పుల్వామా ప్రాంతాలు గోల్డెన్ యాపిల్ పంటకు అనుకూలమైన వాతావరణాన్ని కలిగి ఉంటాయి. రాజోరీ, పూంచ్ ప్రాంతాల్లో 30 శాతం తేనె లభిస్తుంది. పుట్టగొడుగులకు కూడా జమ్మూకాశ్మీర్ సుప్రసిద్ధం. జమ్మూ ప్రాంతంలో 30శాతం పుట్టగొడుగులు లభిస్తాయి. లద్దాక్ నుంచి 40 శాతం ఆప్రికాట్ లభిస్తుంది. కాశ్మీరీ శాలువాలు 80శాతం ఇక్కడే తయారు చేస్తారు.

భువిపై స్వర్గం..

జమ్మూ కాశ్మీర్ ని భూతల స్వర్గంగా పేర్కొంటారు. అక్కడ అందమైన వాతావరణం, ఆకట్టుకునే పరిసరాలు, ఉల్లాసభరితంగా ఉండే కొండలు, లోయలు విహారయాత్రలకు అనుకూలంగా ఉంటాయి. దాల్ లేక్ షికారా రైడ్ అత్యద్భుతంగా ఉంటుంది. సోన్ మార్గ్, గుల్ మార్గ్, పహల్గాం ప్రాంతాలను కలిపి మినీ స్విట్జర్లాండ్ అంటారు. ప్రపంచంలోనే రెండో అత్యంత ఎత్తైన శిఖరం కె2 జమ్మూకాశ్మీర్ లోని హిమాలయాల్లో ఉంది. భారత్ లో అత్యంత పొడవైన రైల్ టన్నెల్ పీర్ పంజల్ ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధభూమి సియాచిన్ కూడా కాశ్మీర్ కి ప్రాముఖ్యత తెచ్చిపెట్టింది. అమర్నాథ్ యాత్ర, వైష్ణోదేవి దర్శనం.. ఇవన్నీ కాశ్మీర్ భారత్ లో ఉండటం వల్లే మనకు సాధ్యమవుతున్నాయి. లేకపోతే ఆయా ప్రాంతాలకు మనం కూడా వీసా తీసుకుని వెళ్లాల్సిందే.


10వేల కోట్ల ఆదాయం..

జమ్మూ కాశ్మీర్ ప్రముఖ పర్యాటక కేంద్రం. ఏడాదిలో ఒక్కసారి, వేసవి సమయంలో పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది మొత్తం అక్కడి ప్రజలకు జీవనభృతి. ప్రతి ఏటా టూరిస్ట్ ల ద్వారా 10వేల కోట్ల రూపాయల ఆదాయం జమ్మూకాశ్మీర్ ప్రజలకు లభిస్తుంది. ఇన్ని ప్రత్యేకతలున్నాయి కాబట్టే జమ్మూకాశ్మీర్ ని సొంతం చేసుకోవాలనుకుంటోంది పాక్. అందుకోసం పాపిష్టి పనులన్నీ చేస్తోంది.

# మే డే...! కార్మికుల దినోత్సవం కాదు...!

## దేశం కోసం ఉగ్రవాదంపై గర్జించే రోజు..! చుంచు కుమార్

## అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు





**హైదరాబాద్ నివాస్ న్యూస్, ఏప్రిల్ 29:**

"త్రివర్ణ పతాకం మన హృదయాల ఊపిరిగా ఉలిక్కిపడాలి..! ఉగ్రవాదానికి ఎదురుగా ప్రతి భారతీయుడు నరసింహ స్వరూపంలో అవతరించాలి!" అంటూ దేశభక్తి జ్వాలలు పుట్టించిన అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ గర్జించారు. ప్రపంచానికి కార్మికుల దినోత్సవంగా ప్రసిద్ధి చెందిన మే 1వ తేదీ, ఈసారి భారతదేశ చరిత్రలో ఓ క్రాంతికారి పుటను రాయబోతోంది. ఇది కేవలం కార్మిక పోరాటాల రోజు కాదు ు దేశభక్తి మహోత్సవంగా నిలవబోతోంది. కుల, మత, ప్రాంత భేదాల్ని మరిచి, విద్యార్థి నుంచి వృద్ధుడి వరకు ప్రతి భారతీయుని హృదయం త్రివర్ణ తేజంతో ఉప్పొంగాలి "దేశభక్తి మాటల్లో కాదు ు ప్రాణత్యాగానికి సిద్ధమయ్యే ధైర్యంలో ఉంది!" ు చుంచు కుమార్ చుంచు కుమార్ ప్రజలను ఉద్దేశించి శక్తివంతమైన పిలుపునిచ్చారు: భారత మట్టిని ఉగ్రవాదపు కన్ను తొక్కితే ు ప్రతి పౌరుడు ఆయుధంలేని సైనికుడిగా మారాలి! త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదు ు ప్రతి భారతీయుని గుండె చప్పుడు! భారతదేశాన్ని కాపాడటం ు ప్రతీ పౌరుని పవిత్ర ధర్మం! దేశం అంటే భూభాగం కాదు ు ప్రతి పౌరుని శ్వాసలో గర్జించే ధైర్యం!

మే 1: దేశభక్తి మహోత్సవానికి నాంది!

ఈ మే డే ు ప్రతి ఊరిలో త్రివర్ణ పతాకాల ఊరేగింపులతో, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ, భారతీయుల ఐక్యతను ప్రపంచానికి చాటి చూపించబోతుంది. ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇవ్వబోతున్నాం:

"భారతదేశం మీద కన్నెత్తి చూస్తే ు ప్రతి పౌరుడు ఆయుధంలేని సైనికుడవుతాడు!"

"ఓటు కోసం కాదు ు జాతి గౌరవం కోసం పోరాడతాం!"

"నా దేశం కోసం ప్రాణత్యాగానికి ముందుంటాను!"

చుంచు కుమార్ ఔజస్విగా ప్రతిజ్ఞ చేశారు:

"నా దేశం కోసం అవసరమైతే ప్రథమ వరుసలో నిలబడి ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నాను!"

భారతదేశం ప్రపంచానికి ఇస్తున్న సందేశం:

భారతదేశం కేవలం భౌగోళిక సరిహద్దు కాదు ు ధైర్యం, త్యాగం, ఐక్యత అనే త్రిమూర్తి!

ప్రతి భారతీయుడు ఆయుధంలేని సైనికుడు ు దేశ రక్షణకు ప్రాణాలర్పించడానికి సిద్ధమైన వాడే!

త్రివర్ణ పతాకం ు ఉగ్రవాదానికి చెంపపేట, ప్రపంచ దేశాలకు ఆదర్శం!

భారత మట్టిని కాపాడటానికి ప్రతీ పౌరుడు ఉగ్రనరసింహుడిగా అవతరించాలి!

మే డే: చరిత్రలో చిరస్థాయిగా నిలవాలి!

ఈ మే డే, కేవలం కార్మికుల గొంతుకల రోజు కాదు. ఇది భారతదేశపు ఉగ్ర గర్జనగా ప్రపంచ దేశాలు గర్వంగా చూసే రోజు కావాలి. భారతదేశం గర్వంగా ప్రపంచ దేశాలకు చెబుతుంది: "జై హింద్! జై భారత్!"

# పేదల ఇళ్ల కూల్చివేత అన్యాయం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఒంగోలు సిటీ: పేదల ఇళ్లను కూల్చడాన్ని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. రఘురామకృష్ణరాజు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో సోమవారం ఆందోళనలు చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఆర్టిసి బస్టాండ్ సెంటర్, సాగర్ హొటల్ వద్ద ఆందోళనలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు మాట్లాడుతూ.. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరులో పేదల ఇళ్లను కూల్చివేసిన ఘటనపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు స్థలాన్ని సందర్శించి, పేదల పక్షాన నిలిచినందుకు రఘురామకృష్ణరాజు తీవ్రమైన పదజాలంతో దూషించారని పేర్కొన్నారు. రఘురామకృష్ణరాజు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, పాలకోడేరులో ఇళ్లు కోల్పోయిన పేదలకు ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ మద్దతు తెలిపి మాట్లాడారు. రఘురామకృష్ణరాజు బాధ్యతారహితంగా వ్యాఖ్యానించటాన్ని ప్రజలు హర్షించరన్నారు. సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో త్యాగం చేస్తున్న జాతీయ నేతల పట్ల అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. నెల్లూరు బాలాజీ నగర్లోని సిపిఎం కార్యాలయం నుండి అన్నపూర్ణ అపార్ట్మెంట్ మీదుగా మినీ



బైపాస్లోని జ్యోతిరావుపూలే విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. శ్రీనివాసరావుపై అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పదవికి అనర్హుడని, ఆయనను రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని కోరారు. విద్యార్థి దశ నుండి ఉన్నత విలువలు, సైదాంతిక రాజకీయ విలువలు కలిగిన వ్యక్తిగా శ్రీనివాసరావు జీవితాన్ని గడుపుతున్నారన్నారు. స్వార్థాలకు పార్టీలను మారుస్తూ.. నైతిక విలువలు కోల్పోయి జీవితాన్ని గడుపుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికార దర్పంతో దౌర్జన్యంగా పేదల ఇళ్లను కూల్చివేయడం అన్యాయమన్నారు.

# గురుకుల పాఠశాలకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష

ఏలూరుజిల్లా **నివాస్ న్యూస్ ప్రతినిధి** మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి 2025-26 విద్యా సంవత్సరానికి ఆదివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి తెలిపారు. ఏలూరు బాలికల గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్



వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 80 సీట్లకు గాను 147 నుంచి విద్యార్థులు అప్లై చెయ్యగా 116 నుంచి పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరి వెంట జిల్లా సమన్వయకర్త, ఏలూరు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి లక్ష్మి వున్నారు.

# వడదెబ్బపై అప్రమత్తం అవసరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు జిల్లా: **నివాస్ న్యూస్ ప్రతినిధి** : ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ హాల్లో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డి ఎం హెచ్ ఓ ఆర్. మాలిని, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్ లతో కలెక్టర్ సమీక్షించారు. వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజూ తగినన్ని నీళ్లు తాగడం, నేరుగా ఎండ వేడిమి తాకకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని చెప్పారు. ముఖ్యమైన పనుల మినహా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఈ సమయంలో శారీరక శ్రమ అవసరమైన పనులను నిర్వహించకూడదని సూచించారు. పిల్లలు, గర్భిణీలు మరియు వృద్ధులు ఎండాకాలం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలు,అధికారులు, సిబ్బంది బయటకు వెళ్లే సమయంలో తల కప్పుకునే విధంగా టోపీలు, గుడ్డ మఫ్లర్లు వాడాలని సూచించారు. లేత రంగుల నూలు దుస్తులు ధరించాలన్నారు. ఆరోగ్యన్నీ దృష్టిలో ఉంచుకుని ఆల్కహాల్, మత్తు పదార్థాలు తీసుకోవడం మానుకోవడం అవసరమని పేర్కొన్నారు. అధిక మసాలా ఉన్న ఆహారం తినకుండా, పోషకతత్వంతో కూడిన తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. శుభ్రమైన తాగునీటినే



ఉపయోగించాలని, కూల్డ్రింక్స్, అధిక చక్కెర ఉన్న పానియాలు, కాఫీ, టీ వంటి పానీయాలను తగ్గించాలని సూచించారు. వడదెబ్బతగిలి అపస్మారక పరిస్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదని, వీలయినంత త్వరగా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలన్నారు. చెమట పట్టక పోవడం, వణుకు పుట్టడం మగత నిద్ర లేదా కలవరింతలు, శరీర ఉష్ణోగ్రత పెరగడం, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం వడదెబ్బ లక్షణాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో, గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారు దీన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, సంబంధిత వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణాతరగతులు ప్రారంభం.



ఏలూరు జిల్లా **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏలూరు జిల్లా కేంద్రగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులను(సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమము) సోమవారం "ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్"(విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలే మొదటినేస్తమని అన్నారు.తరచు గ్రంథాలయమునకు రావడం ఒకఅలవాటు చేసుకోవాల న్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది,కష్టంగా చదవద్దు- ఇష్టంగా చదవండి అంటు ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులకు ఆయన స్నాక్స్ ఏర్పాటు చేశారు.కార్యక్రమములోడిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు అసిస్టెంట్ లైబ్రేరియన్ విటి.సందీప్ కుమార్, డి.శ్రీవల్లి సీనియర్ రీసోర్స్పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ టీచర్, జిల్లా కేంద్ర గ్రంథాలయంసిబ్బంధి,పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆపదలో సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు సహకారం అందించడం మానవత్వమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో స్వర్గీయ పిప్పళ్ల అచ్యుతం పద్మావతి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ ను సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. గ్రామస్తులు, పిప్పళ్ల కుటుంబ సభ్యులు అందించిన సేవలు అద్వితీయమని అన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, సర్పంచ్ శాంతిప్రియ, పిప్పళ్ల రామకృష్ణ, రావుల సురేష్, జనసేన మండల



అధ్యక్షులు జవ్వాది బాలాజీ, కోల్లేపర శ్రీను, పిప్పళ్ల రామకృష్ణ, పిప్పళ్ల శ్రీరామ్, రావూరి దానయ్య నాయుడు, మత్స్యపురి గ్రామస్థుల, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన తరగతులు

చాగల్లు : **నివాస్ న్యూస్ ప్రతినిధి** చాగల్లు మండలం చంద్రవరం శాఖ గ్రంథాలయం ఈనెల 28 నుండి విద్యార్థిని విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభించినట్లు శాఖ గ్రంథాలయ అధికారి కే సుమన్ కుమార్ తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయంలో గల వివిధ రకాల పుస్తకాలను చదువుకోవడానికి మరియు గ్రంథాలయంలో జరిగే వివిధ రకాల సృజనాత్మక పోటీలలో పాల్గొని.. విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని.. సమ్మర్లో గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా



హాజరుకావాలని విద్యార్థులకు తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ గా కాసాని వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

# రాజోలులో టీడీపీ ఇంచార్జ్ ని వెంటనే నియమించాలి.గ్రామశాఖల డిమాండ్



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రియల్ 28: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండల టీడీపీ గ్రామాశాఖ సమావేశం గ్రామాశాఖ అధ్యక్షులు అయనవిల్లి ఏడుకొండలు అధ్యక్షతన అమలాపురం పార్లమెంట్ క్రిస్టియన్ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి, యూనిట్ ఇంచార్జ్ ఇంజెటి రత్నరాజు ఇంటివద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజోలు నియోజకవర్గ పరిశీలకుడు చిటికెన రామ్మోహనరావు ముఖ్యఅతిది గా పాల్గొన్నారు. సఖినేటిపల్లి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 26 తేదీనా జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరు లేకపోవటంపై టీడీపీ గ్రామశాఖ శ్రేణులు. బగ్గుమన్నాయి. అమలాపురం డి ఈ ని వివరణ కోరగా మాకు ప్రోటోకాల్ కలెక్టరేట్ ప్రోటోకాల్ విభాగం నుంచి వస్తుందని, మేము ప్రత్యేకమైన విధానం తొ వేయలేదని చెప్పారు. కేవలం శంకుస్థాపనకు వచ్చిన వారిని మాత్రమే వేస్తామని మరో మాట చెప్పారు. అయితే రానటువంటి ఎమ్మెల్సీలు, మంత్రులు పేర్లు ఎందుకు వేశారు అని ప్రశ్నించాగా దానికి డి ఈ వివరణ ఇవ్వకుండా మీరు కలెక్టరేట్లో ప్రోటోకాల్ విభాగంలో సంప్రదించండని ఉచిత సలహా డి ఈ ఇచ్చారు. మేము మండలములో ఉండే అనేక శిలాఫలకాలు చూసి పరిశీలించి, వాటిపై ముఖ్యమంత్రి పేర్లు, బొమ్మలు ఉ ఒడటాన్ని గుర్తించగా, మేము ఒకటే డిమాండ్ చేస్తున్నాం. కలెక్టరేట్ ప్రోటోకాల్ పేపరు మాకు ఇవ్వాలని, ముఖ్యమంత్రి పేరు శిలాఫలకంపై ఉండాలి లేదా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటో శిలాఫలకంపై ముద్రించబడాలి. ఈ శిలాఫలకం విషయంపై చంద్రబాబు నాయుడు, లోకేష్ కు మెయిల్ ద్వారా వివరించడం జరిగినదని తెలియజేస్తున్నాము. శంకుస్థాపన జరిగిన సమావేశంలో మండల, జిల్లా, రాష్ట్ర టీడీపీ నాయకులను మాత్రమే పిలవలేదు. దీన్ని పూర్తిగా గ్రామాశాఖ తరపున ఖండిస్తున్నాము. రాజోలు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఇలా జరగడానికి ప్రధాన కారణం ఇన్చార్జి లేకపోవటం ఇంచార్జ్ రిజైన్ చేసిన నాటి నుండి అంటే ఎన్నికల ముందు నుండి ఇంచార్జ్ లేకపోవటం వల్ల కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పార్టీ రోజు రోజుకి వీక్ అవుతోంది. కార్యకర్తలలో నిరాశ నిస్పృహ చోటు చేసుకొంటున్నాయి. పార్టీసమస్యలు చెప్పుకోవడానికి ఒక నాధుడు లేక, రాబోయే రోజుల్లో పార్టీ భవిష్యత్ పై ఆగమ్యాగోచరంగా తయారైంది అని ఆవేదన వ్యక్తం చేసారు. పార్టీ కార్యక్రమాలు నిర్వహించే గ్రామ మండల శాఖలు పరిపాలనలో పూర్తిగా విఫలం అయ్యాయని, కార్యకర్తలకు భరోసా ఇవ్వలేకపోతున్నాయని తెలియచేశారు. పార్టీ కంటే వ్యక్తిగత స్వలాభం కొరకు వేంపర్లాడుతున్నారని, పార్టీ ప్రతి పక్షం, కష్టకాలం లో ఉన్నప్పుడు పార్టీని సొంత డబ్బులతో శ్రమతో పార్టీ ని పోషించిన గ్రామాశాఖాలకు ఈ రోజు కనీస గౌరవం లేకుండా పోవటం బాధాకరం అని తెలియజేసారు. కరుడా కట్టిన కార్యకర్తలు నాయకులు అత్యవసర పనుల పరిస్కార సాధన కొరకు, కార్యకర్తల ఒత్తిడి మేరకు మరో పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారు. రాబోయే రోజులలో ఇంచార్జ్ నియమించక పోతే పొద్దుతిరుగుడు పువ్వు సూరీడు (పవర్) వైపు తిరిగినట్టు కార్యకర్తలు నాయకులు తిరిగి పోయే ప్రమాదం ఉంది. పార్టీని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి నాయుకుడికి కార్యకర్తకు ఉందని కలిసి సంగటితంగా పని చేయాలని కోరారు. కష్టకాలంలో ప్రతి కార్యకర్తల మనో భావాలు నిబ్బరంగా ఉండి పార్టీకి అండగా ఉండాలని కోరుకొంటున్నాను. చిటికెన రామ్మోహనరావు చే సభ్యత్వ కార్డ్స్ పంపిణి చేసినారు. రామ్మోహన్ మాట్లాడుతూ ఈ సారి చంద్రబాబు కార్యకర్తల కొసం ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. కార్డు, టాగ్ ఏక కాలం అందజేసిన లోకేష్ బాబుకి కార్యకర్తల తరుపున నా తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. టీడీపీ సభ్యత్వం అనేది పార్టీ గుర్తింపు, సమాజం లో గౌరవం, ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పెంచాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు అయినవిల్లి ఏడుకొండలు, మండల శాఖ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మండల గ్రామశాఖలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ ప్రతీ వ్యక్తి జీవితంలోనూ అత్యంత కీలకము... ఎస్ఐ సురేష్.





మలికిపురం నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థి దశ ప్రతీ వ్యక్తి జీవితంలోనూ అత్యంత కీలకమైన దశ అనీ, ఆ దశలో బాధ్యతాయుతంగా ప్రవర్తించేవారు మాత్రమే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ కుమార్ తెలియజేశారు. అశ్వ (ఆల్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్) విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు పోలిశెట్టి గణేష్ అధ్యక్షతన రాజోలు నియోజకవర్గం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు దీప్తి కళాశాల ఆవరణలో ఘన సన్మానం జరిగిపినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సఖినేటిపల్లి, రాజోలు మండల విద్యాశాఖాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ సమావేశంలో వక్తలందరూ ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేసి, మెమోంట్లతో సత్కరించారు.

ఈ కార్యక్రంలో విద్యార్థి సంఘ నాయకులు పోలిశెట్టి గణేష్, మలికిపురం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, విద్యాశాఖాధికారులు కిషోర్,

మద్దాలి వెంకటేశ్వర రావు, రాజోలు విద్యాశాఖాధికారి నల్లి మనోహర్ ప్రధానోపాధ్యాయులు మెహర్, దీప్తి కళాశాల ప్రిన్సిపాల్ సుధ, మలికిపురం డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు నక్కా రమేష్ బాబు, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో విజేత సువర్ణ పేట...




సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి , ఏప్రియల్ 28: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి గ్రామంలో అండర్ 19 విభాగంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో సువర్ణ పేట జట్టు విజయం సాధించింది. సఖినేటిపల్లి లూథరన్ చర్చికు సంబందించిన తొమ్మిది పేటలు ఈ టోర్నమెంట్ లో రెండో స్థానంలో జయపేట జట్టు నిలిచింది. జనసేన పార్టీ యువనాయకులు బందెల శరత్ రాయ్ విజేత జట్టుకు ప్రైజ్ మనీ 5 వెలు లను స్పాన్సర్ చేయడంతో పాటు ఆయనే స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తోటె సురేష్ , మేడిది శ్రీధర్, జిల్లెల్ల బిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాఖ :నివాస్ న్యూస్ ప్రతినిధి వైద్య ఆరోగ్య శాఖలో, ఎన్ హెచ్ఎం ద్వారా, గ్రామీణ ప్రాంతాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేస్తున్న, ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.ఎస్.ఎన్ ప్రజ్ఞ,అధ్యక్షురాలు గంట సుధ మాట్లాడుతూ, ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సి.ఎచ్.ఓ లను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలన్నారు.

పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలన్నారు. ఈపిఎఫ్ పునరుద్దరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని, ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ ఓ లను మినహాయింపునివ్వాలన్నారు. హెచ్ఐర్ పాలసీ, ఇంక్రిమెంట్,ట్రాన్స్ఫర్, ఎక్స్ గ్రేషియో, పితృత్వ సెలవులు మొదలగునవి అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి.సుధారాణి, పి.దివ్య, బి.శ్రావణి, టి.మోషే, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ




మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ



మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా



అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.

## నివాస్ న్యూస్ సినిమా

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.